



# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 16, మే, 2025


- ఫేక్ డెత్ సర్టిఫికెట్... నామినీగా పెట్టి లక్షల్లో టోకరా...
- ఏజెంట్ వెంకటేశ్వర్లు, బంధు సూర్యనారాయణ
- ఎల్ఐసీ చరిత్రలో అరుదైన సంఘటన
- 23 ఏళ్ల కిందట చనిపోయినోడికి ప్రీమియం
- బంధువులంటేనే అసహ్యం వేస్తోంది...

# మనోళ్లని సాయం చేస్తే... నిండా ముంచారు...



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- మనోళ్లని జాలి పడి సాయం చేస్తే... నట్టేట ముంచారు దగ్గరి బంధువులు... 23 ఏళ్ల క్రితమే చనిపోయిన వారి పేరు మీద ఫేక్ డెత్ సర్టిఫికెట్ సృష్టించి... తననే నామినీగా పెట్టి తన పేరు మీద ఫోర్జరీ సంతకాలు చేసి లక్షల రూపాయలు కాజేశారని ఆలస్యంగా తెలిసిందని కానుగుల హరికృష్ణ పెదవి విరుస్తున్నారు. కానుగుల హరికృష్ణ (తండ్రి లేట్ కానుగుల కోటయ్య) తెలిపిన వివరాల ప్రకారం... తన నాన్న సోదరుడైన కానుగుల సూర్యనారాయణ జామాయిల్ కర్ర సప్లయ్ చేసే వ్యాపారంచేస్తూ 2003లో తనను వారి ఇంటికి పిలిచి, నీ బ్యాంక్ అక్కౌంట్ పాస్ బుక్ కావాలని, ఒక రెండు నెలల పాటుగా నేను వాడుకుంటానని అడిగారు. నేను ఎందుకు బాబాయ్ అని ప్రశ్నించగా తాను జామాయిల్ కర్ర సప్లయ్ చేస్తే వచ్చే అమౌంట్ ను నా అక్కౌంట్ లో వేస్తున్నారు. అందువల్ల ఇన్ కం టాక్స్ కట్ అవుతుందని, బ్యాంక్ లోన్ ఉండడం వల్ల మొత్తం కట్ అవుతున్నాయని తెలిపారు. 2లో



- 80 శాతానికి పైగా పనులు పూర్తి
- గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి తుమ్మల

# జులై 15 కల్లా ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, సూర్య బ్యూరో మే -15 : జులై 15 కల్లా ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి, అధికారులతో కలిసి వేంసూరు నుండి ధాంసలాపురం వరకు ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే గుండా ప్రయాణిస్తూ, క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే జిల్లాలో 3 ప్యాకేజులుగా విభజించి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పనులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి, సమస్యలు గురించి తెలుసుకోవడానికి పర్యటిస్తున్నట్లు తెలిపారు. జులై 15 కల్లా పూర్తిస్థాయిలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. 2వ పేజీలో...

# భూగర్భ జలాలను అభివృద్ధి చేయాలి



- ఫామ్ పాండ్ నిర్మాణం చేపట్టాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- చంద్రుగొండ మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

వివరాలు 2 లో..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చండుగొండ మండలంలో మంగయ్య బంజర, పోకల గూడెం, రావికంపాడు గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం, ఫారం పాండ్స్, కమ్యూనిటీ పశు శాల నిర్మాణ పనులను పరిశీలించారు. చంద్రుగొండ మండలంలో పర్యటనలో భాగంగా ముందుగా కలెక్టర్ మంగయ్య బంజర గ్రామపంచాయతీ పరిధిలోని మాలోతు పకీరీ వ్యవసాయ క్షేత్రంలో నిర్మిస్తున్న పారం పాండ్ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ భూగర్భ జలాలు పెంపొందించడానికి, భవిష్యత్ తరాలకు నీటి ఎద్దటి నివారించడానికి ఫామ్ పాండ్ నిర్మాణం ఎంతో ముఖ్యమని తెలిపారు.

# పేదలకు సేవా మార్గంలో వైద్యం అందించాలి : డిఎస్పీ రెహమాన్

- ట్రాఫిక్ బారికేడ్లను ప్రారంభించిన డిఎస్పీ
- 20 బారికేడ్లను అందించిన ఆదిత్య న్యూరో గ్యాస్ట్రో ఆసుపత్రి



2లో

# మనోళ్లని సాయం చేస్తే... నిండా ముంచారు...

మొదటి పేజీ తరువాయి

అందుకు నేను నా యూనియన్ బ్యాంక్, మొండికుంట బ్రాంచ్ అక్కౌంట్ రన్నింగ్ లో లేదని, అందుకు వారు తాను రన్నింగ్ చేయించి రెండు నెలలపాటు వాడుకుంటానని అనుమతి కోరారు. నేను కూడా మా వాడే కదా అని ఒప్పుకోగా, అతను నన్ను బ్యాంక్ కి తీసుకెళ్లి నా అక్కౌంట్ లో రూ.1000/- డిపాజిట్ చేసి, రన్నింగ్ చేయించారు. తన ఫోన్ నెంబర్, ఏటీఎం కార్డ్ రెండు తానే తీసుకున్నాడు. ఎందుకంటే అక్కౌంట్ లో అమౌంట్ పడగానే మెసేజ్ వస్తుంది వెంటనే తానే నేరుగా ఏటిఎం కార్డ్ తో డ్రా చేసుకోవచ్చని, నాకు ఇబ్బంది ఉండదని చెప్పి, నా అక్కౌంట్ మొత్తం అతనే వాడుకోవడం మొదలెట్టారు. కానీ 29-04-2025న ఎల్ఐసి డిపార్ట్మెంట్ వారు తమ ఇంటికొచ్చి, చనిపోయిన మా నాన్న కానుగుల కోటయ్య గురించి అడిగారు. అందుకు నేను మా నాన్న గత 23 ఏళ్ల క్రితమే (అనగా 14.09.2002 తేదీ)నే అనారోగ్యంతో మరణించారాని వివరించాను. ఎల్ఐసీ వారు తన నాన్న డెత్ సర్టిఫికేట్ అడగగా దాన్ని చూపించగా, ఫోన్ లో ఫోటో తీసుకొని దాంతో పాటు, తన తల్లి అయిన కానుగుల నాగమ్మ ఆధార్ కార్డ్, నా బ్యాంక్ అక్కౌంట్ పాస్ బుక్, ఆధార్ కార్డ్, మొబైల్ నెంబర్ డీటైల్స్ అన్నీ అడుగుతుండగా, నేను ఇవన్నీ ఎందుకు సర్ అని అడిగితే వారు మీ నాన్న పేరిట ఎస్ఐసి పాలసీ మెచూరిటీ కి ఇంకా కొంత బాలన్స్ రావాల్సి ఉందని చెప్పి, గతంలో ఇంకా ఏమైనా ఎల్ఐసీ పాలసీలు ఏమైనా కట్టారా అని అడిగితే కట్టలేదని బదులిచ్చాము. తర్వాత మీరు ఏం పని చేస్తారని అడగగా మేమంతా కూలీ పనులతోపాటు, చిన్న టిఫిన్ సెంటర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామని వివరించాం. ఈ లోగా నా భార్య అయిన కానుగుల మానస జోక్యం చేసుకొని ఎంక్వయిరీ కి వచ్చిన వారు నిజంగా ఎల్ఐసి ఆఫీసు నుండి వచ్చారా? లేక ఫేకా ? అని తెలుసుకొనుటకి మాకు తెలిసిన ఎల్ ఐసీ ఏజెంట్ అయిన అలవాల వెంకటేశ్వర్లుకు ఫోన్ చేసి విషయం చెప్పగా, అతను వచ్చిన వారికి ఎలాంటి ప్రూఫ్ సర్టిఫికేట్ చూపించొద్దని చెప్పారు. మీరు ఇక్కడికి రండని పిలవగా, నేను ఊరిలో లేనని ఫోన్ కట్ చేశాడు. కానీ తర్వాత అనుకోకుండా నేను అశ్వాపురంలో కలుసుకోవడం జరిగింది. అప్పుడు అతను నా దగ్గరికి వచ్చి, మళ్ళీ మీ ఇంటికి వచ్చిన వారు ఎవరు..?, వాళు ఎలా ఉన్నారు?, ఎక్కడి నుండి వచ్చినారు? అని అడుగుతుండగా, అందుకు నేను వారు ఎల్ ఐసీ డిపార్ట్మెంట్ వారు అని చెప్పాను. అప్పుడు ఎల్ ఐసీ ఏజెంట్ అలవాల వెంకటేశ్వర్లు, వాళ్ళు నిన్ను ఇంకా ఏమైనా అడిగారా? నువ్వు వారికి ఏమేమి చూపించావు అనగా, అప్పుడు నేను నాన్న డెత్ సర్టిఫికేట్, నా బ్యాంక్ అక్కౌంట్ పాస్ బుక్, ఆధార్ కార్డ్, అమ్మ ఆధార్ కార్డ్ అడిగారు నేను ఇచ్చాను. వెంటనే వారు ఫోన్ లో స్కాన్ చేసుకున్నారని చెప్పగా, అలవాల వెంకటేశ్వర్లు నువ్వు చదువుకున్నావు కదా? నీకు తెలియదా అలా ఎలా ఇచ్చావు? వచ్చిన వాళ్ళు ఫేక్ ఐతే ఎలా..? అని అన్నాడు. మరి ఇప్పుడు నేను ఏం చేయాలి అని అడగగా, అందుకు ఆయన చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఎలా..? అని. సరేలే అసలు విషయం నేను నీకు కలిసి చెపుతాను. ఫోన్ లో చెప్పే విషయం కాదు అని వెళ్లిపోయాడు. అక్కడి నుండి నేను కూడా మా ఇంటికి వెళ్లిపోయాను. తర్వాత ఊరిలో మా బాబాయి అయిన కానుగుల సూర్య నారాయణ కలిసి, ఈ రోజు మీ ఇంటికి ఎల్ఐసి వారు వచ్చారంట కదా. ఈ విషయం ఇంకెవరికి చెప్పొద్దని, నీకు ఒకే ఒక్క బాబాయ్ ని కదా, ఏమైనా సహాయం కావాలంటే చేస్తానని బతిమిలాడారు. ఎల్ఐసీ వారు మా ఇంటికి వచ్చిన విషయం ఈయనకి ఎలా తెలిసింది..? మరలా అతను ఇంకెవరికి చెప్పకు. నీకు సహాయం చేస్తాను కానీ చెప్పగా కన్ఫ్యూజ్ అయ్యాను. తర్వాత రోజు సాయంత్రం మా బాబాయ్ (1) కానుగుల సూర్య నారాయణ ఎల్ ఐసి ఏజెంట్ (2) అలవాల వెంకటేశ్వర్లు ఇద్దరు కలిసి మా బాబాయ్ ఇంట్లో కూర్చొని, మా బాబాయ్ కొడుకు అయిన కానుగుల వెంకటేష్ ని మా ఇంటికి పంపించి, నన్ను ఎవరికి తెలియకుండా రమ్మనమని చెప్పి పంపించారు. నేను కూడా అలాగే వెళ్ళాను. అక్కడ మా బాబాయ్ అయిన (1) కానుగుల సూర్య నారాయణ మరియు ఎల్ఐసి ఏజెంట్ (2) అలవాల వెంకటేశ్వర్లు ఇద్దరు కలిసి నన్ను మళ్ళీ మీ ఇంటికి వచ్చిన ఎల్ఐసీ వారికి ఏమేమి డాక్యుమెంట్స్ ఇచ్చావని అడుగుతుండగా, నేను అసలు ఇవన్నీ మీకేందుకు ఇన్ని సార్లు అడుగుతున్నారని అనగా, వారు మీ నాన్న పేరున 2016లో ఎల్ఐసీ పాలసీ కట్టామని, 2022లో మీ నాన్న మరణించినట్లు డెత్ సర్టిఫికేట్ సృష్టించి, నామినీగా నాకే (కానుగుల హరికృష్ణ) తెలియకుండా నన్నే పెట్టి, ఆ పాలసీ మెచూరిటీ అమౌంట్ మొత్తం నా బ్యాంక్ అక్కౌంట్ లో పడేలా చేసి, పై అధికారులు లంచాలకి, ఇతరత్రా ఖర్చులకి పోగా, మిగిలిన అమౌంట్ నీ మేము ఇరువురం కలిసి పంచుకున్నామని క్లారిటీ ఇచ్చారు. అప్పుడు నేను అసలు 23 ఏళ్ల క్రితం మరణించిన వ్యక్తిపై మీరు ఎలా ఎస్ఐసి పాలసీ కట్టరని అడగగా అప్పుడు వారు ఇంతకు ముందు మేము ఇలాంటివి చాలా చేశాము, ఇవన్నీ నీకు తెలియదు... మేము ఎస్ఐసి డిపార్ట్మెంట్ వారికి మామూళ్లు ఇస్తే చాలు. అందుకు నేను నాకు తెలియకుండా, నా అక్కౌంట్ నుండి మీరు ఎలా అమౌంట్ డ్రా చేశారని అడిగితే, అందుకు ఎల్ఐసీ ఏజెంట్ అలవాల వెంకటేశ్వర్లు గతంలో మీ బాబాయ్ చెప్పింది అబద్ధం, తన జామాయిల్ కర్ర బిజినెస్ కొరకు అని చెప్పి నీ యూనియన్ బ్యాంక్ అక్కౌంట్ అతనే వాడుతున్నాడు కదా. అసలు ఆ అక్కౌంట్ తీసుకున్నదే... ఈ ఎల్ఎస్ఐసి మెచూరిటీ అమౌంట్ డ్రా చేయడం కోసమేనని చెప్పి, ఒకవేళ మళ్ళీ ఎల్ఐసీ డిపార్ట్మెంట్ వారు వస్తే, మా నాన్న ఎల్ఐసీ పాలసీ మెచూరిటీ అమౌంట్ నా అక్కౌంట్ లోనే పడింది ఇది నిజమేనని, మేమిచ్చిన డాక్యుమెంట్స్ మాత్రమే వారికి చూపించమని బ్రతిమిలాడారు. అందుకు చేయని తప్పుకు, నేను ఎందుకు బాధ్యత వహించాలని అక్కడి నుండి వెళ్లిపోయాను. తర్వాత రెండు రోజులకి వారు ఇద్దరు కలిసి మా ఇంటికి వచ్చి మళ్ళీ మేమిచ్చిన డాక్యుమెంట్స్ మాత్రమే ఎల్ఐసి వారికి చూపించి మమ్మల్ని కాపాడమని, అందుకు పరిహారంగా, మేము ఒక్కొక్కరం రూ.5లక్షల చొప్పున మొత్తం రూ.10లక్షలు ఇస్తామని చెప్పగా, అందుకు నేను గానీ, మా కుటుంబ సభ్యులు గానీ అంగీకరించకుండా, జరిగిన నిజమే చెపుతామని స్పష్టం చేశారు. ఈ విషయమై, మా నాన్న అయిన కానుగుల కోటయ్య ఎప్పుడో 23 ఏళ్ల క్రితం మరణించిన వారి పై గత 9ఏళ్ల క్రితం ఎల్ఐసీ పాలసీ కట్టి మరలా అదే వ్యక్తి 2022లో మరణించినట్లు డెత్ సర్టిఫికేట్ సృష్టించి తద్వారా ఎల్ఐసీ నుండి సుమారుగా రూ.7.63లక్షలు డెత్ క్లైయిమ్ చేసి, నామినీగా నన్నే పెట్టి నా బ్యాంక్ అక్కౌంట్ ద్వారా నాకే తెలియకుండా మొత్తం అమౌంట్ ని డ్రా చేశారు. ఈ విషయమై తగు విచారణ జరిపి, ఈ విధంగా నేరం చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించి, తనను, తన కుటుంబ సభ్యులకి తగు న్యాయం చేయాలని కానుగుల హరికృష్ణ వేడుకుంటున్నారు.

## జూలై 15 కల్లా ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేయాలి...

మొదటి పేజీ తరువాయి





ప్యాకేజీ-1 క్రింద తల్లంపాడు నుండి సోమవరం వరకు 30 కి.మీ. మేర రోడ్డు నిర్మాణం రూ. 772.11 కోట్ల అంచనాలతో చేపట్టగా, 75 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఇట్టి ప్యాకేజీలో 32 స్ట్రక్చర్లు ఉండగా, 29 పూర్తయ్యాయని తెలిపారు. ధాంసలాపురం వద్ద ఎన్ఎస్పి కాల్వలో పిల్లర్ల విషయమై అలైన్మెంట్ లో కాస్త ఆలస్యం అవగా, ప్రస్తుతం పనులు వడివడిగా సాగుతున్నాయన్నారు. ప్యాకేజి-2 క్రింద సోమవరం నుండి చింతగూడెం వరకు 27 కి.మీ. మేర రూ. 637.11 కోట్ల అంచనాలతో పనులు చేపట్టినట్లు, ఇప్పటివరకు 81 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. ఇట్టి ప్యాకేజీలో 39 స్ట్రక్చర్లకు గాను 35 నిర్మాణాలు పూర్తయినట్లు ఆయన అన్నారు. ప్యాకేజీ-3 క్రింద చింతగూడెం నుండి రేచర్ల వరకు 38 కి.మీ. మేర రూ. 804.69 కోట్ల వ్యయ అంచనాలతో పనులు చేపట్టగా, ఇప్పటి వరకు 85 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఈ ప్యాకేజి కి సంబంధించి 55 స్ట్రక్చర్లు ఉండగా, 51 నిర్మాణాలు పూర్తయినట్లు తెలిపారు. పనుల పురోగతికి ఎటువంటి సమస్యలు లేవని, అన్ని ప్యాకేజీలలో పనులు సమాంతరంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో సర్వీస్ రోడ్ విషయమై ప్రతిపాదనలు సమర్పించి, మంజూరు చేయిస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాంత మంత వ్యవసాయ ప్రాంతం కావున, సర్వీస్ రోడ్ చాలా అవసరమని మంత్రి అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే లో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 3 ఎక్జిట్లు ఉన్నాయని, దేశంలోని ఏ రాష్ట్రంలోని నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే లో 3 ఎక్జిట్లు లేవని మంత్రి అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే, ప్రయాణ సమయం ఎంతో ఆదా అవుతుందని, రవాణా వ్యవస్థ మెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నేషనల్ హైవే పిడి దివ్య, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను అభివృద్ధి చేయాలి





మొదటి పేజీ తరువాయి

ఈ ఫామ్ పాండ్ నిర్మాణం ద్వారా భూగర్భ జలాల అభివృద్ధి చెందటంతో పాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో కొంతమంది రైతులు ఫామ్ పాండ్ లలో చేపల పెంపకం లో విజయం సాధించారని, అందరూ వారిని ఆదర్శంగా తీసుకొని లాభాలు గడించాలన్నారు. అనంతరం తోకల గూడెం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీల ద్వారా నిర్మిస్తున్న పొలం బాటను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న కూలీలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలకు అవసరమైన పలుగులు, పారలు అందజేస్తామన్నారు. కూలీలతో ముచ్చటిస్తూ వారితో పాటుగా పలుగు, పార చేతబట్టి కలెక్టర్ పని చేశారు. పోకల గూడెం పంచాయతీ పరిధిలో లో నిర్మిస్తున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు. రావికంపాడు గ్రామపంచాయతీ లో నిర్మిస్తున్న కమ్యూనిటీ పశుశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెట్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అదే గ్రామంలో పలువురు రైతులు సాగు చేస్తున్న మునగ సాగును పరిశీలించి, రైతులకు అంతర్ పంటలు వేయడం ద్వారా రైతులు ఏ విధంగా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు వివరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎంపీడీవో అశోక్, ఏవో నవీన్, ఎంపీ ఓ ఖాన్, ఏపీవో శ్రీను, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు సేవా మార్గంలో వైద్యం అందించాలి : డిఎస్పీ రెహమాన్

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)** – సేవా మార్గంలో పేదలకు సామాన్య ప్రజలకు వైద్యాన్ని అందించాలని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. గురువారం కొత్తగూడెంలోని ఆదిత్య న్యూరో అండ్ గ్యాస్ట్రో ఆసుపత్రి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ కొత్తగూడెం వారికి 20 బారికేడ్లను అందజేశారు. ఈ బారికేటలను డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ప్రారంభించి కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులకు అందించారు. అనంతరం ఆయన ఆదిత్య న్యూరో అండ్ గ్యాస్ట్రో విభాగాలకు సంబంధించిన ప్రముఖ డాక్టర్లు దేవి రెడ్డి ప్రసూన డాక్టర్ షిండే లను అభినందించారు. న్యూరో, గ్యాస్ట్రో విభాగాలకు సంబంధించి పూర్తి సమయం ఉండే డాక్టర్లు కొత్తగూడెంలో అందుబాటులో ఉండడం విశేషమన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చుట్టుపక్కల ప్రాంతాలు ఏజెన్సీ ప్రాంతాలు కావున పేదలు ఎక్కువగా ఉంటారు వారందరికీ అందుబాటులో ఉండే విధంగా వైద్యాన్ని అందించాలని యాజమాన్యాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ , హాస్పిటల్ యాజమాన్యం మారుతి, మణి, సతీష్ మారుతి తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలి

### వారంలోగా రేషన్ కార్డుల పరిశీలన పూర్తి చేయాలి..

### ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..

### టెలి కాన్ఫిరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)** – ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుంచి ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ జతేష్ వి. పాటిల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం పెండింగ్ భూభారతి దరఖాస్తులు, రేషన్ కార్డులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, పెండింగ్ ఎలక్షన్ దరఖాస్తులు పై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1679 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పెండింగ్ దరఖాస్తులు వివరాలను నివేదిక సమర్పించాలని ఏ స్థాయిలో ఎన్ని రోజులు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి అన్న వివరాలు తెలియ పరచాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అధికారులు పారదర్శకంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజా పాలన, మీ సేవ ద్వారా వచ్చిన రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన వారంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ను ప్రామాణికంగా తీసుకుంటుందని, కాబట్టి పేదలకు అందించే సంక్షేమ పథకాల మంజూరులో రేషన్ కార్డు కీలకం అందువలన రేషన్‌కార్డు కోసం చేసుకున్న దరఖాస్తు ల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి, కొత్త రేషన్ కార్డులు మరియు అదనపు కుటుంబ సభ్యుల జతపరచటం, చనిపోయిన వారి పేర్లను తీసివేయడం వంటివి త్వరితగతను పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎంత ఉంది సరిపడా బ్యాగులు అందుబాటులో ఉన్నాయా లేదా ధాన్యం రవాణా అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తరలించడానికి ఎన్ని లారీలు అవసరమవుతుందో అంచనా వేసుకుని దానికి తగినట్టుగా రవాణాకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వాహనాలలో దాన్యం లోడింగ్ చేయుటకు సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ఎక్కడైనా ధాన్యం రవాణాలో ఇబ్బంది కలిగితే పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియపరచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కేవలం ధాన్యంలోని తేమను చూడటం మాత్రమే కాకుండా, రంగు మారిన ధాన్యం గుర్తించి ఆ ధాన్యాన్ని విడిగా లారీలలో కాకుండా ట్రాక్టర్ ద్వారా మిల్లర్లతో సమన్వయ చేసుకొని రవాణా చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అవకతవకలకు లేదా అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎన్నికల దరఖాస్తులు ఫారం 6,7,8 లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఎరువులు, విత్తనాలు పురుగుమందులు సబ్సిడీ ద్వారా అందించాలి–నాయిని రాజు




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**– రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు సబ్సిడీ ద్వారా అందించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా రాష్ట్ర నాయకులు నాయిని రాజు, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర ఎంకన్న, కల్లూరి కిషోర్లు డిమాండ్ చేసారు. ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు నియోజకవర్గానికి అందించాలని కోరుతూ రైతులు గురువారం ఇల్లందు పట్టణంలో ఎల్లన్న విజ్ఞాన కేంద్రం నుండి ఆమ్ బజార్, పాత బస్టాండ్ మీదుగా ఎల్లన్న విజ్ఞాన కేంద్రానికి చేరుకుని సంఘం జెండాను సంఘం అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య ఆవిష్కరించారు. డివిజన్ మహాసభ ఇల్లందు పట్టణంలోని ఎల్లన్న విజ్ఞాన కేంద్రం అమరుడు గండి యాదన్న నగర్ లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మహాసభకు అధ్యక్ష వర్గంగా శ్రీరామ్ కోటయ్య, ఈసం శంకర్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఇల్లందు డివిజన్ ప్రథమ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయకుని రాజు, బుర్ర వెంకన్న, కల్లూరు కిషోర్లు మాట్లాడుతూ ఇల్లందు సీతారామ ప్రాజెక్టు నీళ్లనుఇల్లందు నియోజకవర్గం తో పాటు మహబూబాబాద్ డోర్నకల్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో రైతాంగ సమస్యలు పరిష్కారం కొరకు రాజులేని పోరాటం నిర్వహించామన్నారు. కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులను నివారించాలన్నారు. మార్కెట్ సౌకర్యాలు కల్పించాలని, గిట్టుబాటు ధరల కోసం పార్లమెంట్లో చట్టం చేయాలని, కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను భారత్ విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమంలో రైతు సంఘం కూడా పాల్గొన్నదని, ప్రస్తుతం జరుగుతున్న సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం రైతు ఉద్యమాలు కూడా భాగస్వామ్య ఉన్నదని మన జిల్లాలో భూములు లేని పేదల కొరకు భూ పోరాటం నిర్వహించి వేలాది ఎకరాలను ప్రజలకు స్వాధీనం చేసిందన్నారు. ఈ సందర్భంగా ఎన్నో నిర్బంధాలను లాఠీలను జైలు జీవితాన్ని అనుభవించి ప్రజలతో పాటు నాయకులు కార్యకర్తలు ప్రత్యక్షంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా బిచ్చ, బుర్ర రాఘవులు, గాంధీ, రాంబాబు, కోటేష్, అజయ్, దేవా, ఈరన్న ఎదలపల్లి సావిత్రి ముత్తక్క, టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న, గొగ్గల వెంకటేశ్వర్లు, సింగన్న, రియాజు పాల్గొన్నారు.

# దిండిగాల స్వగృహంలో రాకేష్ రెడ్డికి తేనీటి విందు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**– భారత రాష్ట్ర సమితి నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఇల్లందు రాక సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ తన స్వగృహానికి ఆహ్వానించి తేనేటి విందు ఇచ్చారు. అనంతరం దిండిగల కార్యాలయం నందు ఇల్లందు మండల యువజన నాయకులు భూక్యా సురేష్ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్రావు, ఇల్లందు మండలం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర్ భావ్ సింగ్ నాయక్, 6వార్డు మాజీ కౌన్సిలర్ తోట లలిత శారద, ఇల్లందు మహమ్మద్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, కడంగంచి వీరస్వామి, నరాపాక వసంతరావు, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, నెమలి నిఖిల్, రామ్ లాల్ పాసి, ములుగుండు ఉపేందర్, వైకుంఠం, కామేపల్లి మండల నాయకులు మూడు ప్రసాద్, పుచ్చకాయలు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి.. ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత

### నిధుల మంజూరులో రాష్ట మంత్రులు సంపూర్ణాంగా సహకరిస్తున్నారు

### నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటా

### కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధి సత్తా ఏంటో రాష్ట ప్రజలు గుర్తించారు

### అభివృద్ధి నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే అధికారులదే బాధ్యత

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

### రూ: 3కోట్ల 20లక్షల అభివృద్ధి పనులకు కూనంనేని శంకుస్థాపన



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**– ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్నట్లు కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు, వెంగళరావు నగర్ కాలనీ రాహుల్ గాంధీనగర్ హమాలి కాలనీ వనమా కాలనీ వికలాంగుల కాలనీ వెంకటేశ్వర హిల్స్ కాలనీ కాంట్రాక్టర్స్ కాలనీ మార్కెట్ ఏరియా టీచర్స్ కాలనీ బొడ్డుగూడెం పాత పాల్వంచ ప్రాంతాలలో రూ 3కోట్ల 20 లక్షలతో సిసి రోడ్లు సిసి డ్రైన్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, వారి సహకారంతోనే నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడానికి ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, డీ సుధాకర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు చెరుకూరి శేఖర్, మన్నెం వెంకన్న, వల్లపు యాకయ్య, గౌస్, ఎస్ఏ రెహమాన్, కరీం, కోరే కృష్ణ, కొత్త సురేష్, బిక్కులాల్, బీవీ సత్యనారాయణ, జకరయ్య, వైఎస్ గిరి, నిమ్మల రాంబాబు, ఆవుల సతీష్, భీమా నాయక్, కుర్రు రమేష్, గణేష్, ఆదినారాయణ, రాజేష్, బట్టు మురళి, పైడిపల్లి దుర్గా మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, రాందాస్, ఉపేందర్, పాల్వంచ సిఐ, ఎస్సై, ఎలక్ట్రికల్ ఏడిఈ , మిషన్ భగీరథ ఏడి, పట్టణ మండల ఆర్ఐ లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు మన్నెం అప్పారావు, రావు జోగేశ్వరరావు



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)**– మండలపరిధిలోని అప్పారావుపేట గ్రామంలో గురువారం జరిగిన ఎర్రం శెట్టి వారి వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నెం అప్పారావు, రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు లు పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన జంటకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముష్టిబండ మాజీ సర్పంచ్ బత్తిన తిరుపతిరావు, ఎర్రం శెట్టి సత్యనారాయణ, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### ముకుందాపురంలో ఉధృత ప్రచారం నిర్వహించిన ఐఎఫ్టియు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని గురువారం ఇల్లందు సి హెచ్ పి రైల్వే సైడింగ్ లోను, మండలంలోని ముకుందాపురం క్యాంప్ సెంటర్లో ఉధృతంగా ప్రచారం నిర్వహించి అనంతరం గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్, ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు డి.మోహన్ రావు,నరాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి కార్మికుల మెడకు ఉరితాడు బిగిస్తున్నదన్నారు.కనీస వేతనం నెలకు రూ 26వేలు చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి అప్ప చెప్పొద్దని జరుగు ఈసమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్యూనియన్ రాష్ట్ర నాయకులు ఆదర్ల అంజయ్య, ఐఎఫ్టియు నాయకులు మహేందర్,సాయి,తొండల సర్వయ్య,గంగారపు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు

### రూ 20వేలు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం



అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)– మండలంలోని పాములపల్లి మిషన్ భగీరథ పంప్ హౌస్ క్రింద పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకున్న అశ్వాపురం సిఐ గూడాఅశోక్ తమ సిబ్బందితో కలిసి పేకాట స్థావరాలు పై దాడులు నిర్వహించారు.పేకాట ఆడుతున్న పదిమంది పేకాటరాయులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ 20 వేలు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో పోలీస్ కానిస్టేబుల్ సత్యనారాయణ తో పాటు మరో 9మందిని అదుపులోకి తీసుకున్నారు.

# నాణ్యతలో రాజీ లేదు

### నకిలీ విత్తనాలు అమ్మకాలు లేవు

### శ్రీ సుబ్రహ్మణ్య ఆగ్రో ఏజెన్సీస్

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని మొండికుంట మెయిన్ రోడ్‌లో శ్రీ సుబ్రహ్మణ్య అగ్రో ఏజెన్సీ యజమాని సోమ వెంకటరెడ్డి ప్రతి సంవత్సరం తొలకరి సమయంలో విత్తనం నాటే ముందు రైతుల మేలు కోరుతూ, రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని, తనే నమ్ముకున్న రైతులకు ప్రకృతి విపరీత్యాలు కలగకుండా, మంచి దిగుబడి రావాలని, అధిక మొత్తంలో రైతుకు ఆదాయం కలగాలని రైతుబిడ్డగా ప్రొప్రైటర్ గా గత 20 సంవత్సరాల నుండి పెస్టిసైడ్స్ అండ్ పెటిలైజర్స్ అమ్మ కలలో నమ్మకం కలిగిన సోమ వెంకటరెడ్డి రైతులకు విత్తనాలను అందించారు. తాను చిరు వ్యాపారస్తుడిగా మారుమూల గ్రామంలో షాపు నిర్మించుకొని తాను అమ్మకాలు చేస్తున్న అంచలంచలిగా ఎదిగి ఈ ప్రాంతంలో వ్యాపారంలో మంచి గుర్తింపు ఉన్న వ్యాపారస్తులలో తాను ఒకడు. అంతేకాకుండా ఎరువులు పురుగు మందులు నాణ్యతమైన కంపెనీలు, వివిధ రకాల విత్తనాలు, పత్తి మిర్చి, ఎటువంటి వాటిలో లోపాలు లేకుండా నూజివీడు, వేధా, క్రిస్టల్, శ్రీరామ, అంకుర్ కంపెనీలలో ఎక్కువ లాభాలు ఆశించకుండా రైతుకి సరమైన ధరలకు అందించడంలో మండలనే కాదు ఇతర మండలాలకు కూడా అనేక ప్రాంతాలకు సరఫరా చేయడంలో మొదటి స్థానంలోనే ఆగ్రో ఏజెన్సీ అని చెప్పుకోవచ్చు.

# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచలో కొందరు "పెహల్గామ్ పాపం ముష్కరులదా లేక మోదీ దా లోగుట్టు పెరుమాళ్ కు ఎరుక" అని పోస్ట్ చేసారు. ఆ విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసారు. అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు 22 ఏప్రిల్ 2025న భారతదేశంలోని జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పహల్గామ్ సమీపంలోని బైసరన్ పచ్చిక మైదానంలో పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు పర్యాటకుల బృందంపై కాల్పులు జరిపారు. కనీసం 28 మంది మరణించాగా 20 మందికి పైగా గాయపడ్డారు. ఆ విషయం దేశం లో ప్రజలందరు బాధపడ్డారు కానీ కొందరు కేవలం బీజేపీ పార్టీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మీద ద్వేషం పెంచుకొని సోషల్ మీడియాలో భారత దేశం, దేశ సైనికులమీద,దేశ ప్రధాన మంత్రి మీద విద్వేషపూరితంగా తప్పుడు సమాచారం ఇస్తు ఫేస్ బుక్ లో పోస్ట్ లు చేస్తున్నారు. దానిలో భాగంగా పాల్వంచ లో కొందరు వ్యక్తులు ఉద్దేశ పూర్వకంగా దేశ ప్రధాని మోదీ పెహల్గామ్ లో పర్యాటకులని చంపించాడు అని ఫేస్ బుక్ ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా లో ఇలాంటి తప్పుడు ప్రచారం చెయ్యడం వలన సార్వభౌమాధికారం,ఐక్యత, సమగ్రత కు ముప్పు కలుగుతుంది అని అన్నారు. ఈ విధంగా సోషల్ మీడియా ద్వారా పోస్ట్ లు పెట్టిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమం లో భట్టు నరేష్,మాలోత్ ప్రశాంత్,మాదారపు లక్ష్మణ్,సన్నీ లు పాల్గొన్నారు.

# శేఖరం బంజర్ దారిదోపిడి కేసులో ముగ్గురి అరెస్ట్

### రూ 1500, ఆటో స్వాధీనం

### వివరాలు వెల్లడించిన పాల్వంచ డీఎస్పీ




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ పట్టణ పరిధిలోని శేఖరం బంజర్ దారిదోపిడి కేసులో ముగ్గురి అరెస్ట్ ని అరెస్ట్ చేసినట్లు పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని కరకవాగు నుంచి సోనియా నగర్ పోయే దారిలో ఈనెల 12తేదీ రాత్రి సుమారు 10:00 గంటల సమయంలో పాల్వంచకి చెందిన తిరుమల రాజు, అతని బావ మంగయ్య ఇద్దరూ కలిసి మోటార్ సైకిల్ పై వెళుతుండగా మార్గ మధ్యలో శేఖరంబంజర ఊరి చివరన రైల్వే ట్రాక్ పక్కనే గల రోడ్డు పై గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు ఆటోని అడ్డంగా నిలిపి మోటార్ సైకిల్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపారు. వారిని కొట్టి వారి వద్ద నుంచి ఒక సెల్ ఫోన్, రూ 5వేలు బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పారిపోయారని తెలిపారు. బాధితుడు తిరుమల రాజు అనే వ్యక్తి 13 తేదీన పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఫిర్యాది ఇచ్చిన ఆధారాల ప్రకారంగా ఆటో నెంబర్, ఆటో వెనుక సోగ్గాడు అని వ్రాసి ఉంటుంది అని తెలుపగా ప్రకారం దర్యాప్తు చేపట్టామన్నారు. గురువారం మధ్యాహ్నం ఇట్టి నేరానికి పాల్పడి నటువంటి వ్యక్తుల గురించి నమ్మదగిన సమాచారం రాగా, వ్యక్తులను పాల్వంచ నవభారత్ ఏరియాలో పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన నిందితులు శేఖరంబంజర కు చెందిన ఆటో ఓనర్, డ్రైవర్, బానోత్ కిషోర్,బానోత్ కుమార్, నవభారత్ క్యాజువల్ లేబర్ భుక్య పవన్ వీరిని విచారించగా ఇట్టి వ్యక్తులు నేరానికి పాల్పడినట్లు అంగీకరించారు. అనంతరం ఇట్టి వ్యక్తుల వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన ఆటో, ఫిర్యాదు వద్ద బలవంతంగా లాక్కున్న సామ్‌సంగ్ స్మార్ట్ మొబైల్ ను, వీరు ఖర్చుపెట్టగా మిగిలిన రూ1500 స్వాధీనం చేసుకోబడింది. నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచటం జరుగుతుందని తెలిపారు.

# ఈ నెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : జేఏసి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు గురువారం పిలుపునిచ్చారు. ఇల్లందు సింగరేణి కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యం లో టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓసీలో పిట్ మీటింగ్ బి. బాలాజీ అధ్యక్షతన జరిగిందన్నారు.ఈసమావేశంలో సిఐటియు, ఏఐటియుసి , ఐఎఫ్ టి యు సంఘాల నేతలు అబ్దుల్ నబి, నజీర్ అహ్మద్, నాగేశ్వరరావు, బయ్యా వర ప్రసాద్ లు మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోదీ ,కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నారని, కార్మిక,కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని, 29కార్మిక చట్టాలనే, 4లేబర్ కోడ్ లు తెచ్చారని, దానికి వ్యతిరేకంగా జరిగే దేశ వ్యాప్తంగా, ఒక్క రోజు సార్వత్రిక సమ్మె నరేంద్ర మోదీ కి చెంప పెట్టుకావాలని, కార్మిక చట్టాలను, రక్షణ కోసం, సింగరేణి మనుగడ కోసం జరిగే సమ్మె లో కార్మికులు పాల్గొన్ని విజయవంతం చేయాలని, సమ్మె విజయవంతం కొసం అన్ని గనులపై, డిపార్ట్మెంట్ లపై పిట్ సమావేశాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా కోయగూడెం ఓసీ నందు పిట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది అని జేపీసీ నేతలు తెలిపారు. ఈ సమావేశంలోకార్మిక సంఘాల జెపిసి నాయకులు కె. వీరన్న, గూగులోత్ కృష్ణ, షేక్ సర్వర్,రాంబాబు, బాసు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా మోదుగు రామకృష్ణ ఏకగ్రీవం





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మోదుగు రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన తనపై బాధ్యత మరింత పెరిగిందని,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన మోదుగు రామకృష్ణను నవోదయ కాంప్లెక్స్ వద్ద లేళ్ల వెంకటరెడ్డి,మంగీలాల్ నాయక్ శాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడిగా గుంటక నరసింహ,ప్రధాన కార్యదర్శిగా ఉబ్బపల్లి రాము,15 మందిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**-షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా ద్వారా నిర్వహించబడు కార్పొరేట్ కళాశాల ప్రవేశం కొరకు మార్చి 2025 లో 10వ తరగతి పరీక్షల్లో జి.పి.ఏ 7.0 / 400 మార్కులు పైన సాధించిన ఎస్సీ,ఎస్టీ,బి.సి,మైనారిటీ లకు చెందిన గ్రామీణ ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులు www.telangana.epass.cgg.gov.in వెబ్ సైట్ లో ఈ నెల 17 వ తేదీ నుంచి మే 31 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలనీ ,అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్, ఆశ్రమ, ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, కె.జి.బి.వి. పాఠశాలలు, నవోదయ, కేంద్రీయ విద్యాలయాలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే అర్హులు అని తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు తప్పనిసరిగా గడిచిన ఏడు సంవత్సరముల స్టడీ సర్టిఫికేట్లు అప్లోడ్ చేయవలసి ఉంటుందన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ పదకము నందు ఉత్తీర్ణులైన విద్యార్థులు మరియు సి.బి.ఎస్.ఇ ప్రభుత్వ పాఠశాలల్లో అనగా కేంద్రీయ విద్యాలయాలు , నవోదయ విద్యాలయములలో చదివిన విద్యార్థులు వారి యస్.యస్.సి వివరములను షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖాధికారి కార్యాలయం, రూమ్ నెం.ఎస్-34, సెకండ్ ఫ్లోర్,(కలెక్టరేట్), వి.వి పాలెం, ఖమ్మం వారిని సంప్రదించి వారి యస్.యస్.సి వివరములను ఈ- పాస్ వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు.



అర్హత కలిగిన విద్యార్థులు ఈ క్రింది ధ్రువీకరణ పత్రములతో ఈ- పాస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొనవలెను. 1) యస్.యస్.సి. ధ్రువీకరణ పత్రము.2)మీ సేవ నుండి పొందిన కుల ధ్రువీకరణ పత్రము.3) మీ సేవ నుండి పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రము.4) వసతి గృహ విద్యార్థి అయినచో సంక్షేమ అధికారిచే ధ్రువీకరణ పత్రము.5)ఆధార్ కార్డు.6) బ్యాంక్ పాస్ బుక్ (విద్యార్థి కి సంబంధించినది)7.)ఫిజికల్లీ చాలెంజడ్ (సంబంధిత ధ్రువీకరణ పత్రము).మరిన్ని వివతలకు కార్యాలయ పని దినములలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖాధికారి కార్యాలయం, రూమ్ నెం.ఎస్.34, సెకండ్ ఫ్లోర్, (కలెక్టరేట్), వి.వి పాలెం, ఖమ్మం వారిని సంప్రదించాలని కోరారు.

## దేవరపల్లిని పరామర్శించిన సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 15 :**

మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రధాన అనుచరులు తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్ ఇటీవల హైదరాబాద్లో రోడ్డు ప్రమాదంలో కారు ధ్వంసం అయి తన డ్రైవర్కు కాళ్లు విరిగిన విషయము పాఠకులకు విదితమే అందులో భాగంగా పట్టాభిరామ్ హైదరాబాదులో గల ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స అనంతరం తిరిగి ఇంటికి చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ ముద్దుబిడ్డ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పట్టాభిరామ్ తన నివాస గృహము అయినటువంటి లింగాల గ్రామానికి గురువారం తన అనుచరులతో చేరుకుని పట్టాభిరామ్ ను రోడ్డు ప్రమాదం గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని అటు పిమ్మట పట్టాభిరామ్ కారు డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు అంతేకాకుండా కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డి కళ్యాణ్ కిషోర్ కూడా గురువారం ఆయన నివాస గృహము లింగాల గ్రామంలో పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెదకంటి రామకృష్ణ దేవరపల్లి భాస్కరరావు కాటమనేని వెంకటేశ్వరరావు మాజీ ఎంపీటీసీ సభ్యులు వేమకృష్ణ మేకల కృష్ణ కళ్యాణ్ కిషోర్ పట్టాభిరామ్ ప్రధాన అనుచరులు నలజాల హరీష్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి, నిర్మాణ పనులకు ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



జిల్లాలో పలు అభివృద్ధి, నిర్మాణాల పనులకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. ప్రభుత్వం చేపట్టే నూతన నిర్మాణాలకు స్థల సేకరణ కోసం పలు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. టిటిడి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కోసం పువ్వాడ ఉదయ్ నగర్ గుట్ట పైకి ఎక్కి అనువైన స్థలం, రహదారికి మార్గాలను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జింకలతండా, పువ్వాడ ఉదయ్ నగర్ ల పూర్తిస్థాయి స్థలాల మ్యాప్ లను సిద్ధంచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## -పాతలింగాల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



పాతలింగాల రైతు వేదిక, కామేపల్లి మండలం ఖమ్మం జిల్లా నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అనే కార్యక్రమన్ని కృషి విజ్ఞాన కేంద్రం, వైరా వారు మరియు వ్యవసాయ శాఖ, ఖమ్మం జిల్లా వారి సహకారం తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైరా కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా. కే. రవి కుమార్ గారు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి - సాగు ఖర్చును తగ్గించండి మరియు అవసరం మేరకు రసాయనాల ను వినియోగించండి - నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి పంట మార్పిడిని పాటించండి - సుస్థిర ఆదాయాన్ని పొందండి మరియు రసీదులను భద్రపరచండి- కష్టకాలం లో నష్ట పరిహారాన్ని పొందండి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా, డా. వి. చైతన్య, ఉద్యాన శాస్త్రవేత్త సాగు నీటిని ఆదా చేయండి - బావితరాలకు అందించండి మరియు చెట్లను పెంచండి - పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ డైరెక్టర్ శ్రీ.రాంరెడ్డి గోపాలరెడ్డి గారు మాట్లాడుతూ రైతులు పంట పొలాలను కాల్చకూడా ఉండాలని, పంట వ్యార్థాలనూ భూమిలోనే కలియదున్నాలని కోరారు. రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, పంటలో శాస్త్రవేత్తలు సూచనల మేరకు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించలి అని కోరారు మరియు తగిన మోతాదు లో రసాయన ఎరువులు వాడాలి, విత్తన ఎంపిక, రసీదులు భద్రపరిచడం గురించి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అతిథి గా పాల్గొన్న జిల్లా రైతు సంఘం నాయకులు శ్రీ నల్లమల వెంకటేశ్వర్రావు గారు మాట్లాడుతూ పంట వైవిధ్యకరణ చేపట్టాలని మరియు మార్కెట్ కి అనుకూలమైన మంచి ధర వచ్చే పంటల గురుంచి రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి వెటర్నరీ డాక్టర్.నాగులు గారు మాట్లాడుతూ పశువుల పెంపకం మరియు పశుగ్రాసం ఏ విదంగా పెంచుకోవాలో రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి శ్రీ వేణు గారు మాట్లాడుతూ రైతులకు పామ్ ఆయిల్ సాగు పై, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకం, సబ్సిడీ గురించి వివరించారు. రైతులు కూరగాయల పంటల సాగు వైపు మొగ్గు చూపాలని ఉద్యాన శాఖ అందిస్తున్న ప్రోత్సాహకల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, డా. బి. శ్రీనివాస రావు గారు పాల్గొని పశువుల పెంపకం వల్ల వచ్చే లాభాలను గురుంచి వివరించారు. ఈ కార్యక్రమం లో కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నరసింహా రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో అధిక సంఖ్య లో కొత్తలింగాల క్లస్టర్ రైతులు పాల్గొని వారి సమస్యలకు, సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి సమాధానాలను తెలుసు కొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి బి. తారదేవి గారు మాట్లాడుతూ రైతులు అవగాహన కార్యక్రమలని సద్వినియోగ పరచు కావాలని, మేలైన దిగుబడులు సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ జగదీశ్, నాల్గవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులను పాల్గొన్నారు.

# అక్రమ ఫైనాన్స్, చిట్స్ నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లలో సోదాలు

## -62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు స్వాధీనం... ఆరుగురిపై కేసు నమోదు, ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నిబంధనలకు విరుద్ధంగా చిటీలు, ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారం నిర్వహిస్తున్న పలువురి ఇండ్లలో ఖమ్మం టౌన్ డివిజన్ పోలీసులు సోదాలు నిర్వహించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని పాకబండ బజార్, టిప్టీవోస్ కాలనీ,వేణుగోపాలనగర్, పంపింగ్ వెల్ రోడ్డు,గాంధీనగర్, ఆల్లీపూరం, కొత్తగూడెం, మంచుకొండ ప్రాంతాలలో నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆనాధికార చిట్స్, అధిక వడ్డీలతో ప్రజలను పీడిస్తున్న ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారుల ఇండ్లలో ఏకకాలంలో 8 చోట్ల దాడులు నిర్వహించి తనిఖీలు చేసినట్లు తెలిపారు లక్షల విలువ చేసే 62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు, 12 చిట్టి బుక్స్ లభ్యమయ్యాయినట్లు తెలిపారు. చిట్ నిర్వహకులు తమ కస్టమర్ల నుండి సేకరించిన డబ్బును చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం, దౌర్జన్యాలు, దాడులు చేయడం వంటి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో నగరంలో అక్రమంగా నిర్వహిస్తున్న చిట్స్, ఫైనాన్స్ వ్యాపారుల ఇండ్లలో తనిఖీ చేసి ఆరుగురిలో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించి వారిపై ఖమ్మం వన్ టౌన్ ,టూ టౌన్, ఖానాపురం హవేలీ,రఘునాథపాలెం పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలను అసరగా తీసుకొని గిరిగిరి పేరుతో అధిక వడ్డీ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు. ఎవరైనా ఆనాధికార చిట్టిలు, అక్రమ ఫైనాన్స్ /గిరిగిరి నిర్వహిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# కూసుమంచి మండలంలో 11కుటుంబాలకు "పొంగులేటి ఆత్మీయ భరోసా"

## -కుటుంబ సభ్యులకు అందజేసిన క్యాంప్ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మృతుల కుటుంబాలకు అర్థిక చేయూతను అందించేందుకు గౌరవ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "పొంగులేటి ఆత్మీయ భరోసా" ను కూసుమంచి మండలంలోని 9 గ్రామాల్లో 11 కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం అందజేశారు. ఇటీవలే పలు కారణాలతో చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను ఆదుకునేందుకు గాను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతి కుటుంబానికి రూ.10వేల చొప్పున అర్థిక సహాయం చేస్తానని ప్రకటించగా, ఆ తరరువాత నుంచి మొత్తం 11 మంది మృతి చెందారు. మండలంలోనాయకన్ గూడెం -3, పెరికసింగారం-1, కొత్తూరు -1, నర్సింహులు గూడెం -1, లాల్ సింగ్ తండా-1, గైగొళ్ళపల్లి-1, బోడియాతండా-1, కూసుమంచి -1, లోక్యతండా -1మొత్తం9 గ్రామాల్లో 11 కుటుంబాలకు కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలుస్తారని అన్నారు. చనిపోయిన వ్యక్తులకు ప్రగాడ సంతాపం తెలిపారు. వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్తియా సెట్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బజ్జూరి వెంకట్ రెడ్డి, మహ్మద్ హాఫీజుద్దీన్, పెండ్ర అంజయ్య, చాట్ల పరుశురాం, మారోజు భీష్మాచారి, కంచర్ల వీరారెడ్డి, చెన్నా మోహన్, భారీ వీరభద్రం, ఎండీ.అహ్మద్ అలీ, జనార్ధన్ గౌడ్, కొండా మహిపాల్, శేఖర్ రెడ్డి, రఫీ, మల్సూరు, కోటేశ్వరరావు, ధరావత్ వెంకట్, లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బయ్యా వినయ్, లింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పరిశీలించిన

## :- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**వైరాసూర్యమేజర్ న్యూస్::**

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఖమ్మం టు రాజమండ్రి హైవే ను పరిశీలిస్తున్న గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు వైరా నియోజకవర్గ పరిధిలోని సిరిపురం గ్రామం వద్ద గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి స్వాగతం పలికిన గౌరవ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్‌లి వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా మండల కేంద్రం మీదగా సూర్యాపేట టు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పరిశీలిస్తున్నారు దాంట్లో భాగంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని హైవే వైరా నియోజకవర్గ ప్రారంభం దగ్గర మంత్రి గారికి ఘన స్వాగతం పలికి వారితో పాటు కలిసి హైవేను పరిశీలిస్తున్న గౌరవ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గారు వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు, జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, అదేవిధంగా వైరా నియోజకవర్గ నాయకులు వైర మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా నియోజకవర్గ పిసిసి మెంబర్ కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజా, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, మచ్చ బుజ్జి, మట్టూరి నాగేశ్వరరావు, ధర్నా రాజశేఖర్, జవ్వాజి నాగరాజు, తెల్లూరి వీరయ్య, చింతనిప్పు మాధవరావు, రావూరి అజయ్, పాల్గొన్నారు.

# ఆర్ టి ఐ - తెలంగాణ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న పివీ శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలిపిన - గౌరవరపు జగదీష్

**వైరాసూర్యమేజర్ న్యూస్:- మే - 15**



ప్రముఖ జర్నలిస్ట్ ఆర్ టి ఐ - తెలంగాణ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పివీ శ్రీనివాస్ ని గురువారం హైదరాబాదులో సీనియర్ పాత్రికేయులు గౌరవరేపు జగదీష్ పూలబుకి అందించి శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు మీడియా రంగంలో విశిష్ట సేవలు అందించిన శ్రీనివాస్ ని తెలంగాణ ప్రభుత్వం సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమించడం పట్ల జగదీష్ హర్ష వ్యక్తం చేశారు భారత ప్రభుత్వం 2005లో చట్టం చేసిన సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడు హక్కుగా వినియోగించుకోవాలని కమిషనర్ తెలిపారు.

# వైరా నూతన ఎస్సై పీ రామారావు గారిని కలిసిన ప్రభుత్వ అధ్యాపకులు




**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

వైరా పట్టణ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రామారావు ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు ప్రభుత్వ అధ్యాపకుల సంఘ నాయకులు డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, మేదర వెంకట ముత్యం, కంచర్ల శ్రీకాంత్ తెలిపారు . ఈరోజు వైరా పోలీస్స్టేషన్లో ఎస్సై పి. రామారావు గారిని కలిసి, స్వాగతం తెలియజేస్తూ పుష్పగుచ్చాన్ని అందించడం జరిగింది .వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సందర్భంగా వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మోటివేషన్ కల్పించడానికి సహకరించవలసిందిగా కోరగా, వారు సానుకూలంగా స్పందించి వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

**వైరాసూర్యమేజర్ న్యూస్:**





వైరా మండలం గొల్లపూడి అనాథ వృద్ధాశ్రమంలో లయన్ మిట్టపల్లి నాగేశ్వరరావు తనయుడు అభిషేక్ పుట్టిన రోజుల సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల పూడి వెంకటేశ్వర ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యుల పుట్టినరోజులు పెళ్లిరోజు పురస్కరించుకొని ఆశ్రమల్లో అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమని వృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూడాలని నిర్వాహకులు వారి యోగక్షేమం కూడా అడిగి తెలుసుకుని వారికి చేదోడు వాదోడుగా ఉండాలని సూచించారు అనంతరం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు చెరుకూరు శ్రీనివాసరావు షేక్ లాల అహ్మద్ వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధుని మృత దేహాన్ని మార్చురీకి తరలించిన అన్నం శ్రీనివాసరావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



60 సంవత్సరాల లోపు గుర్తు తెలియని వృద్ధుడు ఖమ్మం నగరంలోని ఒకటవ పట్టణ పోలీస్ పరిధిలో మాతృశ్రీ వైద్యశాల దగ్గర్లో బ్రిడ్జి ప్రక్కన మామిళ్లగూడెం వెళ్లే దారి దగ్గర మతిస్థిమితం కోల్పోయి మాసిన బట్టలతో ఉండి వడదెబ్బతో వేడికి రోడ్డు మీదనే పడిపోయి వాంతులతో చనిపోయినాడు.ఒకటో పట్టణ పోలీస్ సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు పోలీసుల సమక్షంలో మృత దేహాన్ని ఘటనా స్థలం నుండి ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరచడం జరిగినది ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృత దేహానికి అంత్య క్రియలు నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం జిఆర్పి పోలీస్ పరిధిలోని ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ ప్రాంతంలో గుర్తుతెలియని 40 సంవత్సరాల మగ వ్యక్తి రైలు పట్టాల వద్ద మృతి చెందాడు. మృతదేహం వద్ద ఖమ్మం నుండి విజయవాడ వెళ్ళు రైల్వే టికెట్ కలిగి ఉన్నాడు. ఇంకా అతని వద్ద ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించలేదు ఇట్టి మృతదేహాన్ని రైల్వే పోలీస్ వారు ఖమ్మం మార్చురీ లో భద్రపరిచినారు ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున రైల్వే పోలీస్ వారు శవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం పౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని రైల్వే మహిళా పి సి సమక్షంలో వైద్యశాల సిసిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని మృతదేహాన్ని తెల్ల వస్త్రంతో చుట్టి పూలతో గౌరవించి మృతదేహాన్ని మార్చురీ నుండి బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దహన సంస్కారం చేశారు.ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాటు సిబ్బంది పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలి**

**-ప్రతి వారం ఆయిల్ పామ్ సాగు తోటల ఫీల్డ్ విజిట్**

**-ప్రతి గ్రామంలో మరో 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేయాలి**

**-కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డు లలో ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలి**

**-ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత 8 నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ దాదాపు రెండింతలు చేసుకోగలిగామని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను పూర్తి చేసిన క్లస్టర్ అధికారులను అభినందిస్తూ వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో అధికంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేసిన క్లస్టర్, తక్కువ జరిగిన క్లస్టర్ మధ్యలో గల అంతరాలను, కారణాలను తెలుసుకొని మంచి ఫలితాలు సాధిస్తున్న క్లస్టర్ లలో అనుసరిస్తున్న పద్ధతులను అందరూ పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, వానాకాలం నుంచి డీడీలు తీసిన రైతుల పొలాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి ఆ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఆయిల్ పామ్ పంటకు కోతుల బెడద ఉండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని, 4 సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ విస్తరణ, హార్టికల్చర్ అధికారులు రైతుల పొలాల దగ్గరికి వెళ్లి ఆయిల్ పామ్ పండిస్తున్న రైతులతో మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి తన క్లస్టర్ లోని ప్రతి గ్రామంలో కనీసం 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరించేలా చర్యలు చేపట్టాలని, మనం కేటాయించిన లక్ష్యం చాలా తక్కువగా ఉందని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.గ్రామంలో 100 ఎకరాలలో ఆయిల్ పంట సాగు విస్తరణ జరిగితే అక్కడ కలెక్షన్ సెంటర్ కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మన దేశంలో ఎక్కువ శాతం అవసరమైన వంటనూనె ఇతర దేశాల నుంచి వస్తుందని, మన రైతులు పండించే పంటకు తప్పనిసరిగా అద్భుతమైన మార్కెట్ ఉంటుం దని, దీని గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ధాన్యం, మిర్చి, పత్తి పంట కొనుగోలు కేంద్రాల వద్ద ఆయిల్ పామ్ ఫ్లెక్సీలు, వ్యవసాయ మార్కెట్ యార్డు లలో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలని కలెక్టర్ అన్నారు. మక్క, వరి, పత్తి, మిర్చి పంటలు సాగు చేయడం వల్ల వచ్చే ఆదాయం, ఆయిల్ పామ్ పంట వల్ల వచ్చే ఆదాయం వివరాలతో కరపత్రాలను ముద్రించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న ఆయిల్ పామ్ సాగు తోటలను రైతులు పరిశీలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. 40 మంది రైతులను సమీకరించి వారికి బస్సు ఏర్పాటు చేసి ఫీల్డ్ విజిట్



తీసుకుని వెళ్లాలని, మన జిల్లాలో వచ్చే వారం నుంచి రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ జరగాలని, ప్రతి క్లస్టర్ నుంచి ఫీల్డ్ విజిట్ చేసేందుకు రైతులను గుర్తించి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మన క్లస్టర్ పరిధిలో మిర్చి క్లస్టర్ ఎన్ని ఉన్నాయో పరిశీలించి తనిఖీ చేయాలని, నర్సరీ అనుమతి ఉందా, నిబంధనలు పాటిస్తున్నారా వంటివి గమనించాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు పొందాలని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో నివాసం ఉండే వారి వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్, ఉద్యానశాఖ బ్రోచర్ లను ఆవిష్కరి ంచారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మాస్టర్ ప్లాన్ త్వరలో ఆమోదం ....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,-ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం (సూర్య బ్యూరో)**

నగరం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఫైనల్ చేసి ప్రభుత్వంచే ఆమోదింప చేసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో టి.యు.ఎ ఫ్.ఐ. డి.సి. నిధులు 72 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించిన భూ సమస్యల అంశాలను అదనపు కలెక్టర్, మున్సిపాలిటీకి సంబంధించిన అంశాలను కమీషనర్ బాధ్యత తీసుకొని పరిష్కరించాలని అన్నారు.ఖమ్మం నగర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ త్వరలోనే ఆమోదించడం జరుగుతుందని, ఫైనల్ చేసే ముందు ప్రజాప్రతినిధులను సంప్రదిస్తామని అన్నారు. ఖమ్మం మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందిన తర్వాత పెండింగ్ భవన నిర్మాణాలు అనుమతులు త్వరగా జారీ చేయాలని అన్నారు.ప్రభుత్వ భూములను రక్షించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. నగర అభివృద్ధికి మనమంతా సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. నగరంలో పేద ప్రజలకు మధ్య తరగతి వారికి ఏం కావాలో ఒక్కొక్కటిగా పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని, ప్రశాంతమైన ప్రగతి సాధించిన ఖమ్మంను తయారు చేస్తామని అన్నారు. పేదలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని రకాల హామీలను అమలు చేస్తూ అభివృద్ధి పనులను కూడా ఎక్కడ వెనకాడకుండా పూర్తి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామని, వచ్చే వారం నాటికి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58 ప్రకారం పట్టాలు సంబంధించి రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ వెరిఫికేషన్ చేస్తున్నామని, ఇది పూర్తయిన తర్వాత ప్రత్యేక రెవెన్యూ క్యాంపెయిన్ నిర్వహించి అర్హులకు ఇంటి పట్టాలు, హౌస్ నెంబర్ కేటాయిస్తామని అన్నారు.ప్రభుత్వ భూముల సంరక్షణకు కూడా కోర్టు ఆదేశాల ప్రకారం ఏడి సర్వే అండ్ ల్యాండ్ అధికారులతో ప్రత్యేకంగా సర్వే నిర్వహించి



ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేయడం జరుగుతు ందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధిం చిన భూములు ఆక్రమణకు గురైనట్లు సమాచారం అందిందని, రేపటి వరకు దానిని స్వాధీనం చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతీమా జోహారా, స్థానిక కార్పొరేటర్ ప్రశాంతి లక్ష్మి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట నాగమయి దయానంద్ పెనుపల్లి మండలంలో గురువారం పర్యటించారు. పెనుబల్లి గ్రామానికి చెందిన కాటిని చెన్నకేశవ వరలక్ష్మి కుమారుడు మాణికంఠ కుమార్తె ప్రవల్లిక నూతన వస్త్ర అలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. బ్రహ్మలకుంట గ్రామానికి చెందిన భూక్యా కళ్యాణి ఇటీవల మరణించగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్



పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, బొర్రా కోటేశ్వరరావు, బుక్కా కృష్ణవేణి, మాలోతు రాధాకృష్ణ, బానోతు జగన్, పిల్లి నవజీవన్, మల్లెల రాజ, కర్రి కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 16 మే 2025

# రైతాంగం మునగ సాగుతో లాభాలు పొందవచ్చు

## -కలెక్టర్ జితేష్ వి పాటిల్, -మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

## -నీటి కుంటల పనులు, మునగ పంటను పరిశీలన





**జూలూరుపాడు ,సూర్య(మేజర్ న్యూస్) -**
మండలంలోని మాచిన పేట,లోపల మాచిన పేట,పడమటన రసాపురం,జూలూరుపాడు గ్రామాల్లో గురువారం భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విస్తృతంగా పర్యటించారు. ముందుగా కలెక్టర్ మాచిన పేట గ్రామంలో ఇంకుడు గుంట పనుల్లో పాల్గొన్నారు. అనంతరం లోపల మాచినపేట గ్రామంలోని బానోత్ చోక్లి అనే మహిళా రైతు 1 ఎకరంలో సాగుచేసిన మునగ పంటను పరిశీలించారు.రైతు పొలంలో నీటి కుంట(ఫారం పాండ్స్) ఏర్పాటు పనులను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ జితేష్ వి పాటిల్ పడమట నర్సాపురం పంచాయతీ పరిధిలో రైతు పొలంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన పశువుల కొట్టం(కౌ షెడ్స్) ను పరిశీలించారు. ఇంకుడు గుంట,నీటి కుంట ఏర్పాటు పనుల్లో కలెక్టర్ స్వయంగా పలుగు,పార పట్టి పని చేసారు.జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంకుడు గుంట తవ్వే పనుల్లో పాల్గొన్నారు. పాఠశాలలో వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు ఆర్ట్ డ్రాయింగ్, కరాటే, పలు అంశాలను నేర్చుకునేందుకు ఆసక్తి కనబరచాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడు తూ రైతులు తమ పొలాల్లో ఫారం పాండ్స్ ను ఏర్పాటు చేసుకోవాలని, నీటి కుంటల ఏర్పాటు వలన భూగర్భ జలాలను పెంచేందుకు దోహదం చేస్తాయన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు,ఇళ్ల పరిసర ప్రాంతా ల్లో ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జూలూరుపాడు మండల రైతాంగం తమకున్న పొలాల్లో కొంత భాగంలో మునగ పంట సాగు చేసేందుకు ఆసక్తి చూపించాలని,మునగ సాగుకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రభుత్వం పూర్తిగా ఆర్థిక సహకారం అందిస్తుందని తెలిపారు.మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తామని, జాతీయ ఉపాధి హామీ పనుల కూలీలతో మునగ పంటలో పనులు చేయించవచ్చని,తద్వారా వారికి ఉపాధి దొరుకుతు ందన్నారు. మునగ సాగుచేసిన 5 నెలల్లో పంట చేతికి వస్తుందని, దీంతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి విద్యాచందన, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఎంపీఓ తులసీరామ్, ఏపీవో రవికుమార్, వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, హారిక, ఖాదర్ మియ్య, ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న టియుసిఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె

## -జయప్రదం చేయ్యాలని కోరిన ఎదులాపురం గోపాల్ రావు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**
ఈ నెల 20న ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టియుసిఐ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో కార్మికులతో కలిసి సమ్మె గోడ పత్రికలను ఆవిష్కరించారు. గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసేందుకు చూస్తుందని ఆరోపించారు.29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం సవరణ పేరుతో 4 లేబర్ కోడ్ లను తెరపైకి తెచ్చిందని, లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీం కోర్టు తీర్పు అమలు చేయాలని, ఆటో, మోటార్, హమాలీ వర్కర్స్ కి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రైతాంగానికి కనీస మద్దతు ధరను ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దనే పలు డిమాండ్ లతో కార్మిక వర్గం ఒక రోజు సమ్మె చేసి నిరసన తెలుపుతున్నట్లు గోపాల్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంధం చంటి, నిమ్మటూరి గోపాలరావు,శ్రీను, నరేష్, ఈరు, రవితదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి రూ.25,000 ఆర్థిక సహాయం

# అందించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, మిత్ర బృందం





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ఖమ్మం నగరంలోని 46 డివిజన్ జూబ్లీ పురలోని నిరుపేద కుటుంబానికి చెందిన మాదాసు ఇందు వివాహం మే 16న జరగనున్న సందర్భంగా తల్లిదండ్రులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి స్థానిక డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వారికి అండగా నిలిచారు. వివాహానికి వారు స్టీల్ సామాన్లు, పూజా సామాగ్రి అందజేసేందుకు చొరవ చూపారు. కార్పొరేటర్ పిలుపుమేరకు వారి మిత్ర బృందం మంగ రవి టెంట్ హౌస్ సామాన్లు, లెల్లల ప్రవీణ్ 5000 రూపాయలు చీర, సతీష్ 5000, రూపాయలు, పవన్ 3000 రూపాయలు వెరసి మొత్తం రూ.25000 వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పిలుపుమేరకు సాయం అందించిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా డివిజన్ పరిధిలో ఎటువంటి సమస్య ఎదురైన ఒక కుటుంబ సభ్యుడిగా ధైర్యాన్ని కల్పిస్తూ, తమలో ఒకరిగా ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ రజ్జి, కురుమ సంఘం అధ్యక్షుడు దేవర వెంకన్న, శాలివాహన సంఘం అధ్యక్షుడు శనిగరం ఉప్పలయ్య , గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి కన్నం రమేష్, నాయకులు కాటం యాదయ్య, బాల్డె నాగేశ్వరరావు, అచ్చిని వెంకటేశ్వర్లు, చిందం సైదులు, మాలిగా గౌరీ శంకర్, ఊటుకూరి ఆంజనేయులు, భైరోజు సంతోష్, బచ్చ సాయికుమార్, తంగళ్ళపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలు ఎంతో మేలు

## -పోలీస్ స్టేషన్లు, పోలీస్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేసుకోవాలి,-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) -**
జిల్లాలోని అన్ని పోలీస్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసు కోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించు చుకొని, భవిష్యత్తులో నీటి కొరతను అధిగమి చవచ్చని తెలిపారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడకుండా వర్షపు నీటిని ఆదా చేసుకుంటూ ప్రజలం దరూ బాధ్యతగా తమ నివాస ప్రదేశాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఇందులో భాగంగానే జిల్లా పోలీస్ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్ల ప్రాంగణాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు.

# అడవి దున్న చనిపోయిన ప్రాంతాన్ని పరిశీలించిన ఎఫ్డిఓ.



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-**
అశ్వాపురం రేంజ్ పరిధిలో జగ్గారం రైల్వే ట్రాక్ సమీపం లో ట్రైన్ ప్రమాదంలో అడవి దున్న చనిపోయిన ప్రదేశాన్ని గురువారం మణుగూరు సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి మహమ్మద్ సయ్యద్ ముక్సుద్ పరిశీలించారు. అనంతరం దానిని ఖననం చేసి, తనిఖీకు కల్లాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్, డిఆర్ఓ, ధనలక్ష్మి, ఎఫ్ బి ఓ బాబురావు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద వికలాంగుడికి ట్రై సైకిల్ తో పాటు వృద్దులకు రూ.50వేల ఆర్థిక సహాయం..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండలంలోని మునిగేపల్లి గ్రామానికి చెందిన రామా నరేందర్ పెద్ద కుమారుడు రాహుల్ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తుండగా తన మొదటి నెల జీతమును మునిగేపల్లి గ్రామానికి చెందిన వికలాంగులకు ట్రై సైకిల్, వృద్ధులకు నిరుపేదలకు రూ.4000 చొప్పున నగదును మొత్తంగా సుమారు 50 వేల రూపాయల విలువైనటువంటి ఆర్థిక చేయూతను వితరణ చేశారు. కాగా గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, రామ శ్రీనివాసరావు చేతులు మీదుగా బాధితులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సులో ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన మంచి పరిణామమని కొనియాడారు. భవిష్యత్ లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మునిగేపల్లి కాంగ్రెస్ నాయకులు ఎస్కే సైదులు, అప్పగాని రామ్మూర్తి, రామా నరేందర్, రామా నాగేశ్వరరావు, కామినేని అజయ్, ములుగురు బొందయ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ రాహుల్ ని చిన్న వయసులో సేవా భావాన్ని కలిగి ఉండటాన్ని గ్రామ పెద్దలు అభినందించినారు..

సూర్య www.suryaa.com
శుక్రవారం16, మే, 2025

# ఆదివాసి సాంప్రదాయాలను అంతరించిపోకుండా చూడాలి





ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

ములకలపల్లి, సూర్య(మేజర్ న్యూస్) – గిరిజనుల ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు అంతరించిపోకుండా గిరిజన పెద్దలు, యువతి యువకులు కుటుంబ సభ్యులతో కలిసి నేటికీ పాత తరం సాంప్రదాయాల ప్రకారం పండుగ వాతావరణంలా భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.గురువారం ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామపంచాయతీలోని రాజీవ్ నగర్ గ్రామంలో గిరిజనులు జరుపుకుంటున్న భూమి పండుగలో ఆయన పాల్గొన్నారు. భూమి పండుగకు ఆ గ్రామానికి వచ్చిన ప్రాజెక్టు అధికారిని గిరిజనులు అందరూ కలిసి ఆదివాసి సాంప్రదాయ ప్రకారము ఘనంగా స్వాగతం పలికారు. పండుగలో భాగంగా గిరిజన పెద్దలు యువకులతో కలిసి విలంబులతో కోడిగుడ్డును పూజించి, దానిని వారి దేవుడు ఎదురుగా పెట్టి బాణాలతో పగలగొట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాతతరం గిరిజన పెద్దలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు మర్చిపోకుండా ఏ కార్యం తలపెట్టిన ముందుగా గిరిజనుల సాంప్రదాయ ప్రకారం వారి దేవతలను పూజించి పనులు ప్రారంభిస్తారని అన్నారు. అలాగే దుక్కి దున్నే ముందు భూమి పూజలు చేసి విత్తనాలను దేవుని ముందు ఉంచి పూజలు చేసి వాటిని పొలాలలో చల్లితే పంటలు బాగా పండుతాయి అని విశ్వసించి కుటుంబ సభ్యుల వలె అందరూ పూజించిన విత్తనాలను పంచుకొని పొలాల్లో చల్లుకోవడం వారి ఐక్యమత్యానికి నిదర్శనం అని అటువంటి విత్తనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మారుమూల గ్రామమైన గుండాలపాడును జేసీ శర్మ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసిన సమయంలో ఆ గ్రామాన్ని మొట్టమొదటిసారి సందర్శించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించారని, 35 సంవత్సరాల తర్వాత మా గ్రామాన్ని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సందర్శించి గ్రామంలోని సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకోవడంతో ఆ గ్రామములోని ఆదివాసి గిరిజన ప్రజలందరూ ఆటపాటలతో గిరిజన సాంప్రదాయంతో ఘనంగా స్వాగతం పలికి తమ గ్రామంలోకి తీసుకువెళ్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పిఓ దృష్టికి తీసుకువచ్చారు. మారుమూల గ్రామమైన మా గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని, పంటలు పండించుకోవడానికి కరెంటు బోరు మోటర్లు అవసరం ఉన్నదని అలాగే గ్రామంలోని గిరిజన రైతులకు పోడుపట్టాలు కూడా సరిగా అందడం లేదని గిరిజనులు పీవో దృష్టికి తీసుకురాగా, ఐటీడీఏ ద్వారా తప్పనిసరిగా రోడ్డు సౌకర్యం, కరెంటు బోరు మోటార్లు అందిస్తానని, పోడు భూముల పట్టాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి అందరికీ పోడు పట్టాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామస్తులు అందరూ కలిసి పిఓ ని అభినందిస్తూ భూమి పూజలు గాని, గిరిజన సంప్రదాయ ప్రకారం జరుపుకునే పండుగలలో పాల్గొన్న మొట్టమొదటి పీవో మీరేనని అలాగే గిరిజన సంస్కృతిని ప్రాచుర్యం లోకి తీసుకురావడానికి భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేసినందుకు గ్రామంలోని మహిళలు పిఓను ఘనంగా సన్మానించి, మా గ్రామస్తులంతా ఎంతో అదృష్టం చేసుకుంటే ఒక ఐఏఎస్ ఆఫీసర్ 35 సంవత్సరాల తర్వాత మా గ్రామానికి చేరుకొని తమ సమస్యలు విని పరిష్కరించడానికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి,గ్రామంలోని కుల పెద్దలు, యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వామిత్ర చౌహాన్‌ను సన్మానించిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీ కాన్సెప్ట్ తో గత మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి మూడు విశ్వామిత్ర చౌహాన్ ను జిల్లా జడ్జి వసంత్ పాటిల్ గురువారం ఘనంగా సన్మానించారు. ఇటీవల జీనియస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో చోటు దక్కించుకున్న విషయం తెలుసుకున్న జిల్లా జడ్జి ప్రత్యేకంగా విశ్వామిత్ర చౌహాన్ ను పిలిపించి శాలువతో సన్మానించారు. ఇంత చిన్న వయసులో పర్యావరణం కోసం పాటుపడుతున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ భావితరాలకే కాకుండా ప్రతి ఒక్కరికి ఆదర్శమని కొనియాడారు. ఈ సందర్భంగా చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ జడ్జి ఆశీస్సులు తీసుకున్నారు.

# 51 వ రోజుకు చేరిన కేటీపీఎస్ నిర్మాణ కార్మికుల దీక్షలు

## రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి వినతి పత్రం అందజేసిన నాయకులు




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– కేటీపీఎస్ ఆరవదశ నిర్మాణ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్ష గురువారం కి 51వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని రాజ్యసభ సభ్యురాలు మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి కి 6వదశ నిర్మాణ కార్మికులు కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆమె ఇప్పటివరకు యాజమాన్యం స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తానే స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి సమస్యలను వివరించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎల్‌డిఎం కోఆర్డినేటర్ కిషోర్ కుమార్, ఆరవదశ నిర్మాణ కార్మికులు, జేఏసీ చైర్మన్ హాథిరాం, బట్టు తదితరులు ఉన్నారు.

# గోదావరిఖనిలో సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

## 100 కంపెనీలు ... 3 వేల ఉద్యోగ అవకాశాలు

## నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

## సీఎండీ బలరామ్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రామగుండం 1 ఏరియా గోదావరిఖనిలో ఈనెల 18వ తేదీన సింగరేణి ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు సింగరేణి చైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేటు సంస్థల లో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటోందని, ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి జాబ్ మేళాలు ఇకపై ఇతర ఏరియాలలో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ లో ఉద్యోగ నియామకాలతో పాటు, నిరుద్యోగ యువత అందరికీ ఏదో ఒక ఉపాధి లేదా ఉద్యోగం కల్పించడం కోసం ఈ తరహా కార్యక్రమాలను సింగరేణి సంస్థ స్వచ్ఛందంగా చేపడుతుందని , ఈ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఇప్పటికే మందమర్రి, రామగుండం-1, భూపాలపల్లి ఏరియాలలో ప్రారంభించామని ఇతర ఏరియాలలో కూడా త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. యువతలో నైపుణ్యాలు పెంచడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా జాబ్ మేళాలను కూడా ఏర్పాటు చేయిస్తున్నట్లు వివరించారు.

# సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సంస్కృత భాష వేసవి శిక్షణ శిబిరం




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సంస్కృత భాష వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తు న్నారు. సింగరేణిమహిళా జూనియర్ కళాశాల సంస్కృత భాష లెక్చరర్ నాగరాణి ప్రతిరోజు ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు ఈ శిక్షణ తరగతులను స్థానిక సింగరేణి పాఠశాలలో నిర్వహిస్తున్నారు. సింగరేణి సంస్థ విద్యార్థులే కాకుండా పరిసర ప్రాంతాల విద్యార్థులను వేసవి ఉచిత శిక్షణ శిబిరం అన్ని భాషలకు మూలమైన సంస్కృత భాష దాని విశిష్టత, దాని ద్వారా మాతృభాషను నేర్చుకోవడం సులభతరం అవుతుందనే విషయం మీద ఈ శిక్షణ శిబిరంలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది.ఈ సదవకాశాన్ని కొత్తగూడెం ప్రాంతంలో ఎనిమిది నుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు కోరారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఇటువంటి వేసవి శిక్షణ శిబిరాలు ముఖ్యంగా సంస్కృత భాష పట్ల మక్కువతో చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉన్నత పాఠశాల కొత్తగూడెం తరపున ప్రధానోపాధ్యాయురాలు ఏ సాయి, సుజాత, సీనియర్ ఉపాధ్యాయులు డి ఫుల్ సింగ్, సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ కే.సునీల్ కుమార్ లకు, అదేవిధంగా సింగరేణి యాజమాన్యానికి, సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కొత్తగూడెం ఏరియాని సందర్శించిన డిప్యూటీ డైరక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ జార్జ్ జెన్నర్




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియాని డిప్యూటీ డైరక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్(సెంట్రల్), మేనిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్&క్లైమెట్ చేంజ్ డాక్టర్ వి. జార్జ్ జెన్నర్, వారి బృందంతో కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ ను గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా వారిని కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు పుష్పగుచ్చం తో స్వాగతం పలికారు.అనంతరం పద్మావతి ఖని ఏజెంట్ బి రవీందర్, మేనేజర్ ఎం.వి.ఎస్ శ్యాం ప్రసాద్ ఇరువురు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా మైన్ లో బొగ్గు ఉత్పత్తి , రవాణాకు సంబంధించిన వివరాలను వివరించారు. అలాగే మైన్ లో బొగ్గు ఉత్పత్తికి వినియోగిస్తున్న కంటిన్యూస్ మైనర్, ఎల్.హెచ్.డి యంత్రాల పనితీరును వివరించారు. తదుపరి వారు అండర్ గ్రౌండ్ మైన్ లో దిగి మ్యాన్ రైటింగ్ సిస్టం, అండర్ గ్రౌండ్ లోని పంపింగ్ స్టేషన్, సబ్ స్టేషన్, కంటిన్యూస్ మైనర్ పని స్థలాలను సంబంధిత అధికారులతో వీక్షించారు.

# అందాల పోటీలతో రాష్ట్రానికి ఒరిగేదేమున్నది




## సీఎం నిర్ణయాలతో తెలంగాణ అధఃపాతాళానికి

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్ రెడ్డి

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** అందాల పోటీలతో రాష్ట్రానికి ఒరిగేదేమున్నదని, ఈ పోటీల నిర్వహణ వల్ల వరంగల్, హైదరాబాద్ ఖ్యాతి ఇసుమంతైనా పెరుగుతుందా?, సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాల వల్ల దేశంలో తెలంగాణ పేరు అధఃపాతాళానికి పడిపోయిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అందాల పోటీలను రూ.200 కోట్లు ఖర్చు పెట్టి నిర్వహిస్తున్నారని, వాటి వల్ల నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి ఆవకాశాలేమైనా పెరుగుతాయా?, వస్తాయా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అందాల భామలు వరంగల్ వస్తున్నారని మోరీలు కనపడకుండా పరదాలు కట్టారని, రోడ్డు వెంట ఉన్న చిరువ్యాపారుల దుకాణాలను అక్కడి నుంచి ఎత్తేశారని ఇది ఎంతవరకు సమంజసమన్నారు.వరంగల్ కు వచ్చిన అందాలభామల కాళ్లను తెలంగాణ ఆడబిడ్డలతో కడిగించడమేమిటని, దీనిని తెలంగాణ సమాజం ముమ్మాటికి వ్యతిరేకిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో బానిసత్వపు ఆనవాళ్లు ఇంకా పోలేదని విమర్శించారు. రాణి రుద్రమ, చాకలి ఐలమ్మ వారసులైనా, సమ్మక్క– సారక్కల పౌరుషంతో పోరాటం చేసిన ఈ గడ్డలో ఆడబిడ్డలను చులకనగా చూసి, కాళ్లు కడిగించిన ఘటన యావత్ సమాజాన్ని నివ్వెరపోయేలా చేసిందన్నారు. ఈ ఘటనపై తక్షణం సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోరాటల పురిటిగడ్డలో ఆడబిడ్డలను అవమానించిన కాంగ్రెస్ సర్కార్ ను చరిత్ర క్షమించదని దీనిని ఎన్నటికీ మరువబోమన్నారు.అతిథి దేవోభవ అంటే ఈ ప్రాంతానికి వచ్చిన ఎవరినైనా గౌరవిస్తామని, మర్యాదనిస్తామని కానీ కాళ్లు కడిగే కొత్త సాంప్రదాయాన్ని రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని, ఇది ప్రపంచం ముందు తెలంగాణ, భారతదేశ గౌరవాన్ని మంటగలపడమేనన్నారు. విదేశీయురాలైన సోనియా, రాహుల్ ల మెప్పు కోసం సీఎం రేవంత్ ఈ చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ–రేస్ నిర్వహిస్తే రూ.700 కోట్ల వ్యాపారం జరిగిందని, అనేక మంది దేశంలోని క్రీడాకారులు, పారిశ్రామిక వేత్తలు, సినీనటులు ఈవెంట్ కు వచ్చినట్లు తెలిపారు. కానీ అందాలపోటీల వల్ల ఏం లాభం లేదన్నారు. పంటలు పండక, పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయక రైతు బక్కచిక్కి శల్యమైపోతున్నాడని, వారికి భరోసానిచ్చే విధంగా పరిపాలన చేయాల్సింది పోయి తుగ్లక్ నిర్ణయాలతో పాలనను ఆటకెక్కించారని దుయ్యబట్టారు.

ఆరు గ్యారెంటీలను, 420 హామీలను అమలు చేయలేకనే అందాల పోటీలంటూ తెరమీదకు తీసుకువచ్చి సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ పటాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందినదిగా చూపిస్తే, కాంగ్రెస్ సర్కార్ పరిపాలన చేతకాక దేశంలోనే జీరో స్థాయికి తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డిని నమ్మడం లేదని, అప్పు పుట్టడం లేదని తప్పించుకుంటున్నారని కానీ బీఆర్ఎస్ పార్టీ నిన్ను వదలదని, ఇచ్చిన హామీలు నెరవేర్చేదాక ఉద్యోగులు, రైతులు, కార్మికులు, కర్షకులు, నిరుద్యోగుల వెంట ఉండి పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. సరస్వతి పుష్కరాల్లో కటౌట్ కట్టారని, సీఎం, మంత్రుల కాళ్ల కింద సరస్వతి దేవతామూర్తుల చిత్రాలు పెట్టడమేమిటి, ఈ చర్య ముమ్మాటికి దేవుళ్లను అవమానించడమేనన్నారు. బుద్ధి, జ్ఞానం లేకనే ఇలాంటి చౌకబారు పనులకు పాల్పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, సీనియర్ నాయకులు తొగరు రాజశేఖర్, కౌన్సిలర్ వేముల ప్రసాద్ బాబు, పల్లపు రాజు, సింధు తపస్వి, రామిళ్ల మధుబాబు, ఖాజా భక్ష్, సతీశ్, మునీర్, పురుషోత్తం, పూర్ణచందర్, జయరాం పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నమోడీ ప్రభుత్వం

## ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ఈనెల 20 సార్వత్రిక సమ్మె

## జయప్రదం చేయాలని జేఏసీ పిలుపు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగంలో ఏ పరిశ్రమను లేకుండా కార్పొరేట్లకు కట్టబెట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 20 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి, ఐఎన్ టియూసి, సిఐటియు, టీజీబికేఎస్, ఐఎఫ్ టియు సంఘాల నేతలు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. గురువారం కొత్తగూడెం ఏరియా ఎస్ఎన్‌పిసి, ఆర్‌సిహెచ్‌పిలో జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఫిట్ మీటింగ్లో ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి మల్లిఖార్జున్, ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సిఐటియు బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, టీజీబికేఎస్ బ్రాంచి కార్యదర్శి గడప రాజయ్య కార్మిక సంఘాల నేతలు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కొత్త లేబర్ కోడ్స్ అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తూ ఉన్నదిని విమర్శించారు.ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని, వాటి అమలు ప్రతిపాదనను ఉపశమరించుకోవాలని డిమాండ్ చేసారు.



దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని దీనిని నిరసిస్తూ 20 వ తేదీన సింగరేణిలో జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేసారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు కోసం భారతదేశ కార్మిక వర్గం ఉద్యమంలో సింగరేణి కొత్తగూడెం పర్మినెంట్, కాంటాక్ట్ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, ఐఎన్టియూసి, సిఐటియు నాయకులు గట్టయ్య, కత్తెర్ల రాములు, సంధ్యబోయిన శ్రీనివాస్ , హుమాయూన్, గడల నరసింహారావు , బూటకపు రాజేశ్వరరావు, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్, కుమార స్వామి, అనుక్ రాజ్, మంతెని నరసింహ, గౌస్, దాసరి శ్రీనివాస్, నర్సింగ్, రమేష్ , అశోక్, ప్రేమ్, లాలహ్మద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20 దేశ వ్యాప్తసమ్మెలో అన్ని వర్గాల కార్మికులు పాల్గొనాలి





## సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ పిలుపు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కొత్తగూడెం పట్టణంలో ఉన్నటువంటి అన్ని వర్గాల కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక వర్గం అంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం పట్టణంలో ఆటో కార్మికుల వద్ద ,కార్ డ్రైవర్ కార్మికుల వద్ద, ఆర్టీసీ కార్మికుల వద్ద, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ సంబంధించిన అన్ని అడ్డాల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గ్రూప్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ మీటింగ్లలో రమేష్ మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు అన్యాయం చేసే విధంగా ప్రత్యక్ష పరోక్ష పన్నుల ద్వారా సంపాదించిన సంపాదన మొత్తం టాక్స్ లకే కట్టే విధంగా ఉన్నటువంటి చట్టాలన్నీ రద్దుచేసి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు న్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. టాక్సీల పేరుతో ఇన్సూరెన్స్ ల, ఫైనాన్స్ పేరుతో... ఆర్థిక సమస్యలతో ఇప్పటికే సతమవుతమవుతున్న ట్రాన్స్పోర్ట్ కార్మికులందరికీ ప్రభుత్వమే ప్రత్యేకమైన పథకం ద్వారా “సహకార్ “ ఏర్పాటుచేసి ఈ యాప్ ద్వారా ట్రాన్స్పోర్ట్ కార్మికులకు కిరాయిలు అందేలాగా ప్రజలకు అనుసంధానం చేస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి కార్మికులకు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు రూ 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరారు. కార్మిక చట్టాల ప్రకారం సహాయం అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉందని ఆయన తెలిపారు. అటువంటి బాధ్యతను తప్పుకొని నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకువచ్చి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు అన్యాయం చేసే విధంగా చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పికొట్టేలా దేశవ్యాప్త సమ్మె జరగబోతుందని భారతదేశ వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం ట్రాన్స్పోర్ట్ కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోళ్లు రద్దు అయ్యే వరకు కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉద్యమించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ కార్మికులు గణేష్, రవి, నరసింహ, సైదులు, వీరస్వామి, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన సింగరేణి సంస్థ సిఅండ్ఎండీ







**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి ప్రధాన ఆసుపత్రిని సింగరేణి సంస్థ ఛైర్మన్ ,మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన ప్రధాన ఆసుపత్రిలోని అత్యవసర వార్డు తో పాటు అన్ని వార్డులను,ఆసుపత్రిలో ఉద్యోగులకు వైద్య సేవలు అంధించే అన్ని విభాగాల ను, ఫార్మసీ ని తనిఖీ చేశారు. ఫార్మసీ లో లభ్యమయ్యే మందుల వివరాలను ఫార్మసిస్ట్ లను, వార్డులలో గల రోగుల వివరాలను సంబంధిత డాక్టర్లను,నర్సులను అడిగి తెలుసుకొని రోగులతో వారి వారి అనారోగ్య వివరాలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆసుపత్రి లో వేచి ఉన్న కొందరు ఉద్యోగులు, కుటుంబ సభ్యుల ద్వారా ఆసుపత్రి లో అందుతున్న సేవల పట్ల వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే విధముగా చికిత్స నిమిత్తమై వేచి ఉన్న మరి కొందరిని సందర్శించారు.ఈ సంధర్భముగా అయన మాట్లాడుతూ సింగరేణి సింగరేణి సంస్థ కార్మికుల, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని యాజమాన్యం ఎక్కడా కూడా ఖర్చుకు వెనుకాడక అత్యుత్తమ రీతిలో వైద్యం, పౌష్టికాహారం అందిస్తుందని, కార్మికులు వారి కుటుంబ సభ్యులు త్వరితగతిన కోలుకునే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తుందని తెలియజేశారు. అందులో భాగముగా సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునీకరిం చామని, అంతర్గత మెడికల్ ఆఫీసర్స్ ఇటీవల స్టడీ లీవ్ పై స్పెషలిస్ట్ కోర్స్ పూర్తి చేసుకొని వచ్చారని, అన్ని స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండేందుకు వీలుగా మరికొంత మంది స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించుకోబోతున్నాం అని, ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే దిశగా తీసుకున్న చర్యలలో భాగముగా ప్రాధమికముగా ఈ మధ్య కీళ్ల మార్పిడి ఆపరేషన్లను మన ఆసుపత్రులలోనే కూడా విజయవంతముగా నిర్వహించుకు న్నామని తెలిపారు. అతి త్వరలో సింగరేణి సంస్థ హైద్రాబాద్ నందు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించటానికి ఏర్పాట్లను చేస్తున్నామని, అని తెలిపారు. అదే విధముగా రోగులకు కావలసిన అన్నీ మందులను అందుబాటులో ఉండేలా చూడాలని, ఉద్యోగులకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టవలసిన చర్యల గురించి సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ కి సలహాలను సూచించారు. అత్యవసర వార్డు ను ఈఆర్( ఎమర్జెన్సీ రెస్పాన్స్ డిపార్ట్మెంట్) గా మార్చి లైఫ్ సేవింగ్ ప్రొసెడ్యూర్ అందేలా చూసి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, ఏసిఎంఓలు ఎం.ఉష, సునీలా, సీనియర్ పిఓ మండల శ్రీనివాస్, అన్ని స్పెషలైజేషన్ల డాక్టర్లు, మెడికల్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.